ప్రారంభోత్సవానికి సహకార సంఘం కార్యాలయం సిద్ధం

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతుంది. 2017 సంవత్సరంలో అప్పటి చైర్మన్ ఈ జగన్నాథ్ రెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు నిర్మించాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కోరగా తమ సొంత నిధుల నుండి 10 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు.నిధులు లేకపోవడంతో పిల్లర్లకే ఉండేది. తరువాత ఈ కార్యాలయం సహకార సంఘం చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ కార్యాలయం ఎరువులు నిల్వ చేయడానికి గోదాం



ఏర్పాటు చేశారు.ఈ నెల ఆఖరులో ప్రారంభం అవుతున్నట్లు తెలిసింది.ఈ పాతకార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

ముస్లిం స్మశాన వాటిక రహదారికి ఎమ్మెల్యే రెండు లక్షలందజేత

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

దొడ్డలోనిపల్లి 17 వ వార్డులో గల ముస్లిం స్మశాన వాటిక కు రహదారి ఏర్పాటు నిమిత్తం తన నియోజకవర్గ నిధుల నుంచి 2లక్షల రూపాయల చెక్‌ను సోమవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయంలో వార్డు ఇంచార్జీ అశ్వక్, హాకీం లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాసర్‌మౌలనా,బిలాల్, జహంగీర్, ముతార్, మన్సూర్, నిరంజన్, ఖాదర్, ఫరీద్, ముస్తాక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



చదువుకుంటే భవిష్యత్తు మీదే

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

చదువుకుంటే భవిష్యత్తు మీదే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గంజి లింగయ్య కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతిభా పురస్కారాలను అందించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల కు ప్రతిభా పురస్కారాలు అందించడం ఆనందంగా ఉంది అని ఆయన చెప్పారు. విద్య మీద తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. ఇక విద్యకోసం దూరప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో ఇంజనీరింగ్, లా కళాశాల తో పాటుగా సాంకేతిక శిక్షణ ఇప్పించే కేంద్రాలు కూడా మన ప్రాంతానికి వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పిల్లలను మంచి స్థితిలో ఉన్న ఉద్యోగులు , విద్యార్థులను దత్తత(మెంటర్) తీసుకుని వారిని ప్రోత్సహించడం ఎంతైనా అవసరం ఉంది అని ఆయన కోరారు. ఆ భగవంతుడు మన మహబూబ్ నగర్ వారికి ఎప్పుడూ చదువుల తల్లి సరస్వతి అండగా ఉంచారని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి వెంకటేష్, లక్ష్మణ్ యాదవ్, మైత్రి యాదయ్య, డాక్టర్ శ్రీనివాస్ రాజు, యెన్.శ్రీనివాసులు, మెట్టుకాడి శ్యాం సుందర్ పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

• టీఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య



నవతెలంగాణ- హన్వాడ

రాష్ట్రంలో జిల్లాలో పేద విద్యార్థుల కోసం తీసుకొచ్చిన విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని టి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య హాజరై మాట్లాడారు రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో 12 వేల పాఠశాలలు మూతపడ్డాయని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారని అన్నారు వారికి విద్య హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్ట ప్రకారం 25శాతం సీట్లు నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్య చట్టం విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని అన్నారు ఈ నెల19న హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో రాష్ట్రస్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య కృష్ణ కిరణ్ యాదయ్య వెంకటేష్ రాజు శ్రీను రాములు సంఘ నాయకులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన అల్లే జస్వంత్ అనే బాలుడు ప్రమాదవశాత్తు మరణించారు. వెంటనే బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి నాయకుల ద్వారా సమాచారం అందజేశారు. ఆయన వెంటనే స్పందించి అల్లే జస్వంత్ మృతికి సంతాపం తెలిపారు.అనంతరం వారి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కప్పేరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కావలి రామకృష్ణ, ఎఎంసి డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, కాడల ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. రాజాపూర్ మండలంలో కుచ్చర్కల్ గ్రామనికి చెందిన బత్తుల చెన్నయ్య(35) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ గిరి, నర్సింలు, బ్యాగరి వెంకటయ్య, మంగలి నరసింహులు, చిన్నయ్య, రాజేష్ గౌడ్, చెక్కల రవికుమార్, యాట బాలస్వామి, శ్రీకర్, నాగేష్, దీక్షిత్, సంజు గౌడ్, మిద్దె యాదయ్య బీఆర్ఎస్ కార్యకర్తలు, యువసేనసభ్యులు పాల్గొన్నారు.



ఆహార ధాన్యాలు కరువు

• తగ్గిన చిరు, పప్పు ధాన్యాల సాగు
• అవగహన కల్పించడంలో అధికారులు విఫలం
• కానరాని పాలెం పరిశోధనలు
• వ్యాపార పంటలవైపు రైతుల మొగ్గు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో నూటికి 80 శాతానికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. 20 ఏళ్ల గ్రామీణ ప్రాంతాలలో సాగు గురించి మనం పరిశీలిస్తే... అధికంగా ఆహార పంటలయిన పప్పు, చిరుధాన్యాలే సాగు చేసేవారు. ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. నూటికి 80 శాతం భూముల్లో పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలనే సాగు చేస్తున్నారు. చిరుధాన్యాలు, పప్పు దినుసులను సాగు చేయించడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. ప్రతి ఏటా17 లక్షల ఎకరాలు సాగయ్యేది. పెరిగి నీటి లభ్యత వల్ల సాగు 22 లక్షలకు పెరిగింది. పెరిగిన సాగులో 10 శాతానికి మించి చిరు, పప్పు దాన్యాలు సాగు చేయడం లేదు. చిరు, పప్పు దాన్యాలు సాగు చేయించడంలో అవగహన కల్పించడానికి పాలెం దగ్గర వ్యవసాయ పరిశోదన కేంద్రాన్ని స్థాపించారు. నీ పరిశోధనలో అత్యధిక దిగుబడులు ఇచ్చే చిరు, పప్పు దినుసుల సాగుపై రైతులకు అవగహన కల్పించాల్సింది. ఈ పరిశోధన కేంద్రంలో అనేక నూతన వంగడాలను తయారు చేస్తున్నారు.వీటి యొక్క ప్రాధాన్యతను తెలియజేయడంలో వ్యవసాయ అధికారులు ఎఓ, ఎఇఓలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాలల్లో రైతులను సమావేశ పరిచి సాగు గురించి తెలియజేయాల్సి ఉంది. ఏరకం భూమిలో ఏ విత్తనం వేయాలో వారికి తెలిసేలా చెప్పాలి. ఈలాంటి చైతన్యవంతమైన కార్యక్రమాలు ఏవీ చెప్పడం లేదు.



.గ్రామాలల్లో ఒకప్పుడు సాగు అంటే పప్పు ధాన్యాలైనా కంది, బటానీ, పెసర, పప్పుశనగతో పాటు జొన్న, రాగులు, బార్లీ వంటి సాగు చేసేవారు. ఇప్పుడా పంటలు ప్రతి ఏటా తగ్గిపోతున్నాయి. చివరికి గ్రామీణ రైతులు వీటిని అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. కాలుష్య ఆహారం తిని అనారోగ్యబారిన పడుతున్న తరుణంలో ఈ ధాన్యాలను తినడం మనకు మంచివి కావు.వీటిని సాగు చేసేందుకు రైతులకు అవగహన కల్పిండంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారనే విమర్శలున్నాయి. చిరుధాన్యాల సాగు విషయంలో పాలెం పరిశోధనాలయం పక్కనే ఉన్నా...ఫలితాలు మాత్రం రైతులకు చేరడం లేదని రైతు సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు



ప్రయోజనాలు : చిరుదాన్యాలు, పప్పు దినుసల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. బీపీ షుగర్ లేవల్స్ తగ్గిండంలో చిరుదాన్యాలు దోహదపడుతాయి.ప్రోటీన్స్, మినరల్ వంటి విటమిన్లు ఉంటాయి. ఆరోగ్యమైన జీవితానికి ఇవి బాగా తోడ్పడుతాయి. పప్పులు గుండె ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రక్తపోటు తగ్గించడానికి సైతం ఈ పపులు ఉపయోగపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచు తోంది. కాంతి వంతమైన చర్మాన్ని ఈ ఆహార పదార్థాలు కల్పిస్తాయి. అందుకే ఇటువంటి ధాన్యాల సాగుపై రైతులను దృష్టి పెట్టేలా వారికి అవగహన కల్పించాల్సిన అవసరముంది.

పాలెం పరిశోధనలు రైతులకు చేరువ చేయాలి

జిల్లాలో వాణిజ్య పంటల మీద ఉన్న ధ్యాస ఆహార పంటల మీద లేదు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో చిరుదాన్యాలు, పప్పు దినుసుల సాగు తగ్గింది. పక్కనే పాలెం పరిశోదన కేంద్రం ఉన్నా... దాని ఫలితాలు సమీప రైతులకు చేరడం లేదు. రైతులకు అవగహన కల్పించడం ద్వారా చిరు, పప్పు దాన్యాల సాగు పెంచడానికి ప్రయత్నాలు చేయాలి.వీటిని సాగు చేసే రైతులకు రాయితీ విత్తనాలు, పంట సహాయం చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్

ఆరోగ్య శాఖ అన్ని కేటగిరీలకు బదిలీలు చేపట్టాలి

• పిఆర్సి,ప్రమోషన్స్ తక్షణమే అమలు చేయాలి
• తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీఎంఈయు) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖలో అన్ని కేటగిరీల వైద్య రంగ ఉద్యోగులకు బదిలీలు వెంటనే చేపట్టాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ టీజీఎంఈయూ పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహబూబ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టీజీఎంఈయూ జెండాను సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరించి వేడుకలను ఘనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ:- ప్రభుత్వ వైద్య శాఖలో పనిచేస్తున్న వైద్య ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని విజ్ఞప్తి చేశారు. పిఆర్సి, ప్రమోషన్స్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని కోరారు. వైద్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ప్రభుత్వం ఏకకాలంలో వైద్యరంగంలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేయాలని కోరారు. హక్కుల సాధన కోసం వైద్య ఉద్యోగులు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని



పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మహబూబ్నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, యూనియన్ సీనియర్ నాయకులు రాం ప్రసాద్,మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుల పి.సురేష్, యూనియన్ నాయకులు భాస్కర్,అరుణ్,సత్యం, గోపాల్ నాయక్,వెంకటేష్,శాంతకుమారి, బ్రాంచ్ అధ్యక్షులు అనిత,శ్రావణి,నిర్మల,రాజశ్రీ, రుక్మిణి ,వరలక్ష్మి,రేణుక, యాదమ్మ,అనిత, రాధిక,లలిత,విశ్వశాంతి,అలివేల, చెన్నయ్య, జె.నరసింహ,మొగులన్న,అంజి, వీరాంజనేయులు,యుగంధర్ రెడ్డి, నైసన్,మహేష్,శేఖర్,రామకృష్ణ,నాగమ్మ,సత్యమ్మ,నాగలక్ష్మి,వరలక్ష్మి,లక్ష్మి, ఇందిరా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ మీదుగా కొత్లాబాద్ వరకు ఆర్టీసీ సేవలు ప్రారంభం

• నవతెలంగాణ ఎఫెక్ట్
• బస్సుసౌకర్యం కల్పించిన అధికారులు



గండీడ్ : నవ తెలంగాణ పత్రికలో గత నెల 23న పల్లెలేరు గాని.. పల్లె వెలుగు.. కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులు పరిగి డిపో నుండి గండీడ్ మీదుగా కొత్లాబాద్ వరకు ఆర్టీసీ సేవలు సోమవారం ప్రారంభి ంచారు.దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చిన్నవార్వాల్, చిన్నవార్వాల్,సాలార్‌నగర్ ప్రజలు ఆర్టీసీ బస్సుకు స్వాగతం పలికారు. ప్రతిరోజు పరిగి నుండి గండీడ్ మీదుగా కొత్లాబాద్ కు రెండు పూటలా బస్సు కల్పించడంతో వివిధ గ్రామాల ప్రజలకు, కళాశాల విద్యార్థులకు మండలానికి వెళ్లడానికి సౌకర్యవంతంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, పుల్లారెడ్డి, నరసింహారావు, చిన్న వార్వల్ ఆంజనేయులు గౌడ్,జనార్ధన్ రెడ్డి,వెంకట్ యాదవ్, బాలస్వామి,బంటు యాదయ్య, లక్ష్మయ్య గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్



మహబూబ్‌నగర్‌లో..

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బక్రీద్ పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ ఈద్గా దర్గా వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు సోమవారం శుభాకాంక్షలు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. మహబూబ్ నగర్ ఈద్గా అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు.రాష్ట్ర ప్రజలకు ముస్లిం సోదర సోదరీమణులకు అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు. కులమతాలకు అతీతంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మన్నే జీవన్ రెడ్డి మిథున్ రెడ్డి,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ :భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు వెళ్లి మత పెద్దల గురువులు ఆదేశాల మేరకు ముస్లిం సోదరులు నమాజ్ అనంతరం అలైబాలై తీసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు..హిందువులకు దసరా పండగ ఎలాగానో ముస్లిం సోదరులకు బక్రీద్ కూడా అలాగనేనని తెలుపుకున్నారు.

మిడ్జిల్ :మండల కేంద్రంతోపాటు వాడియాల, బోయిన్పల్లి, మున్ననూర్ ,వెలుగొమ్ముల , రాణి పేట, దోనూర్, కాచనపల్లి తదితర గ్రామాలలో సోమవారం బక్రీదు పండుగ పరిశుద్ధత నిర్వహించారు. ఒకరికి ఒకరు అలయబలై తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్ రబ్బాని, ఎంపీటీసీ సభ్యులు గౌస్, అశ్వక్, మతిన్,, ఖాదర్, బాబా,సల్మాన్, రషీద్, జబ్బార్, రఫీ, మహబూబ్, పెద్ద గ్రామాల చెందిన మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..



బాలానగర్‌లో..



కందనూలులో..

నవతెలంగాణ

2

వనపర్తి

మంగళవారం | జూన్ 18, 2024 | www.navatelangana.com

జిల్లా ఉపాధ్యక్షులుగా గట్టు మధుసూదన్




- కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ - మదనాపురం

అఖిల భారత గౌడ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన గట్టు మధుసూదన్ గౌడ్ ఎంపికైనట్లు ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎంపికైన మధును కొనియాడుతూ సోమవారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, యువ జన నాయ కులు, గ్రామస్తులు, గౌడ సంఘం నాయకులు ఆయన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. మునుముందు మరెన్నో పదవులను అనుభవిస్తూ గ్రామ శ్రేయస్సుకు తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తిరూరల్

వనపర్తి జిల్లాలో బక్రీద్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం మైనారిటీలకు వనపర్తి శాసనసభ్యులు తూడీ మేఘారెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు . దైవ ప్రవక్త స్ఫూర్తితో ప్రజలు సత్యం , న్యాయం, ధర్మం త్యాగం , సహనం , పరోపకారం బాధ్యత భావం అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు సుఖశాంతులతో జీవించాలని కోరారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వనపర్తిలో ఎల్లప్పుడూ మతసామరస్యం వెల్లి విరియాలని ఆకాంక్షించారు

పసి పాపపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితుడిని శిక్షించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి



నవతెలంగాణ - వనపర్తి

పెద్దపెల్లి జిల్లాలోని కాట్నపల్లి గ్రామంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నరసింహ కాలనీ లో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తల్లి పక్కలో నిద్రిస్తున్న పాపని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన ఘటన ఒళ్లు జలదరించేలా చేసిందన్నారు. ఆడది అర్థరాత్రి ఒంటరిగా నడిచినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు భావించాలని గాంధీజీ చెప్పారని, కానీ ఈ రోజు పట్ట పగలు కూడా రోడ్ల మీద తిరిగే పరిస్థితి మహిళకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి పక్కలో నుంచి ఎత్తుకెళ్లడం చూస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని స్పష్టంగా తేటతెల్లమవుతుందన్నారు. ఇంత నీచాతి, నీచానికి ఒడిగట్టిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. సంఘటనలు జరిగినప్పుడే సానుభూతి పర్యటనలు చేసి చేతులు దులుపుకోవడం కాదని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంకోసారి ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా భయపడే రీతిగా శిక్షలు ఉండాలని సూచించారు. సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి దుర్ఘటన జరగడం చూస్తుంటే మహిళలకు రక్షణ కరువైందని, పిల్లల్ని ఇంకా ఏ విధంగా పెంచాలో తల్లులకు అర్థం కాని ప్రశ్నగా మిగిలి పోతుందన్నారు. మహిళల డ్రెస్సింగ్ ని చూసే పురుషులు రెచ్చిపోతారనే సన్నాసులు అభం శుభం ఎరగని చిన్నారి పైన అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనపై ఏ విధంగా సమాధానం చెప్తారని ప్రశ్నించారు. నేటి సమాజంలో మహిళల్ని సరుకుగా మార్చి, డబ్బులు దండుకునే కార్పొరేట్ వ్యవస్థ మారాలని, వారికి కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ గోడగా నిలుస్తూ కఠిన చట్టాలు అమలు చేసినప్పుడే ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కావని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఉమా, సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక, కవిత, శోభ, కా శమ్మ, పార్వతి, శేషమ్మ, నరమ్మా, భాగ్యమ్మ వెంకటమ్మ,జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భీమా కాలువలో .. జమ్ము గడ్డిని తొలగించాలి : సీపీఐ



నవతెలంగాణ - వీపనగండ్ల

భీమ కాలువలో జమ్ము గడ్డిని తొలగించాలని సిపిఐ పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంక గోపాల్, శ్రీరామ్, గోపాలకృష్ణ అన్నారు. మండల పరిధిలోని వల్లభాపురం, తుంకుంట, బొల్లారం పలు గ్రామాలలో భీమ కాల్వలను వారు పరిశీలించి మాట్లాడారు. కొన్ని ఏళ్ల కిందట నిర్మించిన బీమా కాలువలో జమ్ము గడ్డి, మట్టి మట్టి పూడి పోవడం జరిగిందన్నారు. దీంతో గ్రామాల గ్రామాల చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు రాక పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. ఈ పనులను ఎండాకాలంలో చేపటాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం మూలంగా చేపట్టలేదని ఆరోపించారు. రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి కాలువలో పూడిక పోయిన జమ్ము గడ్డిని, మట్టిని తొలగించి రైతులకు సాగునీరందినందుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా దెబ్బతిన్న లైనింగ్ పనులను భీమా అధికారులు మరమ్మతులు చేపట్టాలన్నారు. తక్షణమే పనులు చేపట్టకపోతే రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జయ రమేష్ పానగల్ సీపీఐ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, మాజీ వార్డు నెంబర్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అసోసియేషన్.. నాయకులకు ఘన సన్మానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులుగా నూతనంగా ఎన్నికైనటువంటి దొంత అశోక్ ఏ యాదగిరిని వాకింగ్ టీం సభ్యులు సోమవారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగబంది యాదగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి దాచా లక్ష్మీనారాయణ మారం బాలేశ్వర శెట్టి గోనూరు వెంకటయ్య వాకింగ్ టీం సభ్యులు భాస్కర్ రెడ్డి , సుదర్శన్ , రవి, సుదర్శన్ రెడ్డి, ధర్మారెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగవల్లి యాదగిరి దశ లక్ష్మీనారాయణ కొత్తగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులను అభినందించారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ .. గ్రామ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతకుంట శేఖర్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు చింతకుంట శేఖరుతో కెకును కట్ చేయించి స్వీట్లు తినిపించారు.అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడితేనే.. హక్కులు సాధ్యం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. విజయలక్ష్మి
- ముగిసిన సీఐటీయూ జిల్లా స్టేట్ యూనియన్ శిక్షణ తరగతులు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే మన హక్కులు సాధ్యం అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. విజయలక్ష్మి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రేనిక బంకెట్ హాల్‌లో ఈ నెల 16 17తేదీలలో జరిగిన జిల్లా ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. సోమవారం ఉదయం వర్తమాన రాజకీయాలు కులం మతం అవగాహన అనే అంశంపై సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ బీజేపీకి 240 సీట్లు మాత్రమే వచ్చాయని , గత 2019 ఎన్నికల్లో సీట్లు సాధించిన బీజేపీ ఇప్పుడు బలహీన పడిందని, 64 సీట్లు తగ్గాయని ఎన్ డీ ఏ భాగస్వామి పక్షాలపై ఆధార పడాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై నాలుగు లేబర్ కోర్టులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కులం పుట్టుకతో వస్తుందని , కులం పేరు మీద కార్మిక వర్గం విడిపోరాదని , కులంలో దళితులపై నేటికి అంటరానితనం, కులవివక్ష కొనసా గుతుందని, దీనికి వ్యతిరేకంగా సీఐటీయూ ఉద్యమించాలని , కార్మిక వర్గం ఐక్యంగా పోరాడినప్పుడే మన హక్కులు సాధిస్తామని , కులం పేరుతో సంఘాలూ విడిపోరాదని అన్నారు. మతం వ్యక్తిగతమని, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా ప్రజల జీవిస్తున్నారన్నారు. అనేక మతాలకు భారత దేశం నిలయమని, ఈ దేశంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు , బౌద్ధులు , సిక్కులు, పార్శీలు తదితర అనేక మతాలు ఆచరిస్తున్న వారు ఉన్నారని , వారికి ఇష్టమైన మతాన్ని వాళ్ల ఆచరించవచ్చునని అన్నారు. కానీ బీజేపీ ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ హిందూ,ముస్లింల పేరుతో ప్రజ లను కార్మికులను విడదీయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. మతం పేరుతో విడిపోరాదని మైనార్టీ మతస్తులను రెచ్చగొట్టి హిందూ,ముస్లింల ఘర్షణలు జరిగితే ఓట్లు వస్తాయని బీజేపీ అనేక పాటలు పడు తుందని విమర్శించారు. భారత రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం అని లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వివిధ కార్మిక సంఘాలు సీఐటీయూ విశిష్టత అనే అంశంపై సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్య ఉద్యమంలో ఐక్య కార్మిక ఉద్యమం బలమైన పోరాటాలను నిర్మించిందని , స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిందని, సమరశీల పోరాటాలు నడిపించారని 1947 తర్వాత స్వాతంత్ర్యం వచ్చాక ఉమ్మడి కార్మిక ఉద్య మంలో సైతాంతిక విభేదాలు వచ్చాయని అన్నారు. రెండు స్తంభాల సిద్ధాంతం ముందుకు వచ్చిందని, ప్రభుత్వానికి అనుకూలంగా ఉండి కార్మికుల హక్కులు సాధించాలని , కొంతమంది యజమానులకు ప్రభు త్వానికి పాలకవర్గాలకు అనుకూలంగా మారినప్పుడు కార్మిక ఉద్యమం బలంగా ఎలా నడుస్తుందన్నారు. తప్పని సరి పరిస్థితిలో కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేసేందుకు 1970లో ఉమ్మడి కార్మిక సంఘం నుంచి ఐక్యత పోరాటం అనే నినాదంతో సీఐటీయూ ఏర్పడిందని వివరించారు. 1970 నుంచి ఇప్పటివరకు జరుగుతున్న ఉద్యమాలలో సీఐటీయూ ఐక్య పోరాటాలకు రథసారథిగా వ్యవహరిస్తుందన్నారు. తాత్కాలిక ఆర్థిక సమస్యలపై పోరాడుతూనే దీర్ఘకాలిక కార్మిక వర్గ రాజ్యస్థాపన కోసం సోషలిస్టు సమాజ స్థాపన కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని ఒక లక్ష్యంతో సీఐటీయూ పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాజు అధ్యక్షత వహించారు ఈ క్లాసులలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ కే సునీత జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఏన్ రమేష్ గంధం మదన్ సూర్యవంశం రాము బుచ్చమ్మ కోశాధికారి శారద జిల్లా నాయకులు బుచ్చన్న జ్యోతి నారాయణ భాగ్యమ్మ శివమ్మ బాబు సాగర్ కావలి ఆంజనేయులు రంగస్వామి మద్దిలేటి వివిధ కార్మిక సంఘాల కార్మిక నాయకులు అంగన్వాడి ఆశ బీడీ హమాలి భవన నిర్మాణం ఐకేపీ వీవోఏలు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక 'బక్రీద్'

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

నవతెలంగాణ - వనపర్తి

బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని, బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చిన్నారెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని, బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదన్న స్ఫూర్తిని చాటిచెపుతోందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్‌పాకనాటి కృష్ణ,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు..

నవతెలంగాణ - వనపర్తి రూరల్

బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తన ఇంటి దగ్గర ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ త్యాగానికి కరుణకు భక్తికి విశ్వాసానికి ప్రతీక అని మహమ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం కరుణ ఐక్యత అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ గంధం పరంజ్యోతి జాత్య నాయక్ వేణుగోపాల్ సూర్యవంశం గిరి నీల స్వామి యుగంధర్ రెడ్డి చిట్యాల రాము తోట శ్రీను తదితరులు ఉన్నారు. అలాగే ముస్లిం సోదరులకు మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్పేట్ రోడ్డు లో గల ఈద్గా వద బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల నమాజ్ అనంతరం బీ ఆర్ ఎస్ వనపర్తి నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పండగలు ఆప్యాయతలకు ప్రేమానురాగాలకు నిలయమని అందరూ ప్రేమాభిమానాలతో అందరం కలిసి ఉండాలని బీ ఆర్ స్ నాయకులు అన్నారు. కార్యక్రమంలో గట్టు యాదవ్ రమేష్ గౌడ్ నీళ్ల స్వామి బి లక్ష్మయ్య ఎర్ర శీను వాకిటి శ్రీధర్ పెండెం నాగన్న యాదవ్ గులం ఖాదర్ ఖాన్ ఇమ్రాన్ సునీల్ వాల్మీకి గంధం పరంజ్యోతి నందిమల్ల అశోక్ జమీల్ ముని కుమార్ తోట శీను అలిం ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ..

బక్రీద్ పండుగ సందర్భంగా గోపాల్పేట్ రోడ్డులోని ఈద్గా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య , మున్సిపల్ కౌన్సిలర్ సత్యం , లక్ష్మీ , రవి యాదవ్ , చంద్రకళ , ఎల్‌బిసి కృష్ణ , భువనేశ్వరి, శ్యామ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణబాబు , నందిమల్ల చంద్రమౌళి , డీ. వెంకటేష్ , బొంబాయి మన్యంలు పాల్గొన్నారు.

మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు..

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం ముస్లింలు ఘనంగా బక్రీద్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా మజీద్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. పార్టీలకతీతంగా నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా బక్రీద్ ..

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సోమవారం పట్టణంలోని పట్టణ శివారులో గల ఈద్గా దగ్గర ,ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను మైనార్టీ సోదరుల కుటుంబాలు సుఖశాంతులతో ఉండాలని దీవించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ మండలాధ్యక్షులు రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్,పట్టణ న్యాయవాది టీ అశోక్ కుమార్,వెంకట్ నరసింహారావు, రఫీ, శంషీద్, మైనార్టీ మత పెద్దలు, మైనార్టీ నాయకులు, మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

త్యాగ నిరతికి బక్రీద్ ..

నవతెలంగాణ - మదనాపురం

త్యాగ నిరతికి బక్రీద్ నిదర్శనమని ముస్లిం సోదరులు అన్నారు. మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, కొత్తపల్లి,అజ్జకొలు,రామన్ పాడ్, గోపన్ పేట తదితర గ్రామాలలో ముస్లింలు బక్రీద్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదులు,ఈద్గాల వద్దకు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకున్నారు.ప్రతి ఒక్కరూ దాన,సేవ గుణాన్ని అలవర్చుకోవాలని చెప్పుకుంటూ ఒకరినొకరు అలింగణలు చేసుకున్నారు.అదేవిదంగా ఆయా పార్టీల నాయకులు మండలంలోని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా బక్రీద్ పండుగ ..

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంతోపాటు గోవర్ధనగిరి, కల్వరా ల, తూముకుంట ,బొల్లారం, గోపాల్ దిన్నె, పలు గ్రామాలలో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పండుగను జరుపుకున్నారు. గ్రామాలలో ఈద్గా ల దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి, సహనానికి, ఐక్యతకు ప్రతిరూపంగా మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరు లు ఒకరినొకరు ఆ లింగం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వరా ల జమ మసీద్ అధ్యక్షులు ఎండి సర్దార్, కార్యదర్శి జాబిద్, కోశాధికారి నయీమ్, గఫర్, రషీద్, ఖలీల్, అమీర్, ఖాదర్ బాషా, మజీద్ ఖాజా మైనుద్దీన్, రజాక్, సమీర్, ఖ జా మైనుద్దీన్, మస్తాన్, మౌలాలి ,అసరుద్దీన్, షాజహాన్, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక ప్రార్థనలు..

నవతెలంగాణ - అమరచింత

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీదు పండుగను సోమవారం అమరచింత మున్సిపాలిటీలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా దగ్గర పురపాలక ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈద్గా దగ్గర ఆరోజు ఉదయం 9 గంటలకు ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని మూలాన అల్తాఫ్ బేగ్ బక్రీదు పండుగను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ముస్లిం లందరూ సమైక్యంగా ఉండి దేవునిపై విశ్వాసంతో సన్మాన మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని ఇచ్చారు. బక్రీదు పండుగను పురస్కరించుకొని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరై ముస్లింలకు వేడుకల యొక్క శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలందరూ సోదర భావంతో మెలగాలని వాకిటి శ్రీహరి కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అయూబ్ ఖాన్, ఖాజా హుస్సేన్, మైనద్దీన్, రఫీ, కలాం భాష, తౌఫిక్, తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో..



వనపర్తిరూరల్‌లో..



ఆత్మకూరులో..



మదనపురంలో..



వనపర్తిలో..



పెబ్బేరులో..



వనపర్తిరూరల్‌లో..



వనపర్తిరూరల్‌లో..



వీపనగండ్లలో..

నేడు డివైఎఫ్ఐ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ వర్మ



నవతెలంగాణ-కందనూలు

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ హాజరవు తున్నారన్నారు. కాబట్టి ఉమ్మడి జిల్లా కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన ఒక ప్రకటనలో కోరారు

కిలో టమాట రూ.80,కిలో పచ్చిమిర్చి రూ.160

నవతెలంగాణ- అచ్చంపేట



కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అచ్చంపేట కూరగాయల మార్కెట్ లో సోమవారం కిలో టమాట ధర రూ.80 నుంచి రూ.100 రూపాయల వరకు పలికింది. కిలో పచ్చిమిర్చి రూ.160లకు విక్రయిస్తున్నారు. సామాన్య ప్రజలు కూరగాయలు కొనాలంటేనే జంకుతున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో పావు కిలో టమాట పావు కిలో పచ్చిమిర్చి కొనుగోలు చేసి రోజులు గడుపుతున్నారు. కూరగాయల సాగు తగ్గిపోవడం కారణంగానే ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- కోడేరు

కొల్లాపూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి హామీ కల్పించడం కోసం పరిశ్రమలు నెలకొల్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) కోడేరు మండల పార్టీ సభ్యుల శిక్షణ తరగతుల సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గంలో కాగిత పరిశ్రమ, సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సహజ వనరులు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పరిశ్రమలు నెలకొల్పడంలో అలసత్వం వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు.ఎంతోకాలంగా నినాదం గానే మిగిలిపోయిన కాగిత పరిశ్రమ, సిమెంట్ పరిశ్రమలను ప్రస్తుత ప్రభుత్వాలు అమల్లోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.మామిడి తోటలు పుష్కలంగా ఉన్న ఈ ప్రాంతానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేసి పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి పి నరసింహ,మండల కమిటీ సభ్యులు వెంకటమ్మ ,డి. శివుడు, రవి, రాజు, నాయకులు మరాటి వెంకటయ్య వీ రాజేష్, నరసింహ, జే .నరసింహ, శ్రీను, కల్వకోల్ రాములు, చాకలి కృష్ణ, ఈశ్వర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల్లో కోచ్ లను నియమించాలి

- జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్



నవతెలంగాణ అచ్చంపేట

రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. క్రీడా ప్రాంగణాలలో సరైన కోచ్ లను నియమించి , క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసు కొని రావాలని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడా కారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి క్రీడాప్రాంగణాలు నిర్మించడం జరిగిందన్నారు. కోచ్ లను నియమించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది నిరుద్యోగ పీఈటీ లు ఉన్నారని , ప్రతి ఏడాది మరో రెండు వేల మంది పిఈటిలు శిక్షణ పూర్తి చేసుకుని బయటికి వస్తున్నారని ఆయన తెలిపారు. క్రీడా ప్రాంగణాల్లో కోచ్ లను నియమించి సరైన శిక్షణ ఇప్పిస్తే క్రీడారంగంలో రాష్ట్ర, జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలు, కళాశాలలో కూడ సరిపడా వ్యాయామ ఉపాధ్యాయులు లేరని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో వ్యాయామ విద్యను ప్రవేశపెట్టినట్లయితే ..దేశానికి క్రీడల్లో మంచి గుర్తింపుతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

పాండు కుటుంబానికి అండగా సగర సంఘం..



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రానికి చెందిన మెకానిక్ పాండు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన పాండు కుటుంబానికి కల్వకుర్తి సగర సంఘం ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సహాయం 50 కిలోలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పడకంటి వివేకానంద, వావిలాల భీమయ్య,పడకంటి రాజు,విష్ణు,యాదయ్య,యాదగిరి, రాఘవేందర్, హరికృష్ణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో ఎల్ఓసి చెక్కు కొండంత అండ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఆపదలో ఉన్న నిరుపేదలకు ఎల్ఓసి చెక్కు చికిత్సలో కొండంత అండగా ఉంటుందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాకమోని తిరుపతి అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని గ్రామ యువ నాయకులు కొత్తపేట అర్జున్, సాతాపూర్ గ్రామ జూపల్లి యువసేన నాయకులు శివరాజేశ్వరరావు ఎక్సైజ్ ,పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం రూ.2లక్షల 50 వేలు ఎల్ఓసిని సాంక్షన్ చేయించారు. ఎల్ఓసిని సోమవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బాధితునికి కుటుంబానికి అందజేశారు.కుటుంబ సభ్యులు ఆపద సమయంలో తమకు సహాయం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ వి.సత్యం,మాజీ ఎంపీటీసీలు నారాయణరావు, వెంకట స్వామి గౌడ్, నారాయణ రావు, యాపట్ల మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల చంద్రయ్య, అర్జున్, జూపల్లి యువసేన నాయకులు పాల్గొన్నారు.



హరితహారం మొక్కలకు రక్షణ ఏదీ ?

- ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పు 66 ఫీట్లు
- సాగు చేస్తూ 20 ఫీట్లకు కుదించిన రైతులు
- నాటిన చెట్లు ధ్వంసం,
- ప్రజాధనం వృధా, వాహనాలకు ఇబ్బందులు



ఆర్అండ్ బీ రోడ్ పక్క హరితహారం చేట్లు తొలగించి దగ్గరకు దున్ని రోడ్ మీదా పోయే వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. కలిగిస్తున్న కొందరు రైతులు చోద్యం చూస్తున్నా అధికారుల తీరు పట్ల ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామా శివారులో చాలా ఏళ్ల క్రితం నుండి హరితహారం లో భాగంగా నాటుతున్న మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది అవగాహన ఉన్న మొక్కలు తొలగించి రైతులు రోడ్డు పక్కకు దుక్కులు దున్నడం గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతా ఉంది అధికారుల సైతం అదే రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్న గాని ఏ ఒక్కరోజు కూడా అట్టి రైతులకు చెప్పిన దాఖలాలు ఎక్కడ లేవు అతి సమీపంగా రోడ్డుకు వరి చేలు నాటడంతో వచ్చి పోయే వాహనాలకు సైడ్ తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్నది లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్ సైడ్ హరితహారం మొక్కలు



నాటుతే వాటిని ప్రతి సంవత్సరం తొలగిస్తున్నారు. మొల్గర గ్రామానికి చెందిన ఒక రైతు రైస్ మిల్లు సమీపంలో రోడ్డుకు అతి సమీపంలో ప్రతి సంవత్సరం వరి చేను నాటడం జరుగుతుంది. అదేవిధంగా లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు రోడ్డుకు సమీపముగా దున్నుతు హరితహారం మొక్కలు నాటనీయకుండా అడ్డుపడడం జరుగుతున్నది. కనుక ఆర్ అండ్ బి అధికారులు దీని మీద చర్య తీసుకొని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో మాట్లాడి మొక్కలు నాటించి మొక్కలకు భద్రత ఏర్పాట్లు చేయాలని మొక్కలను ధ్వంసం చేసిన అట్టి వారి పైనా పూర్తి విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రోడ్డుపైన వచ్చిపోయే ప్రజలు, గ్రామస్తులు, అధికారులు రోడ్డు ఇరువైపులా ఉన్న రైతుల భూమి పరిధిని సమక్షించి రోడ్డు పొడవునా హద్దులు ఏర్పాటు చేస్తే ఎలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ పునరవృత్తం కాకుండా ఉంటుందని గ్రామస్తులు అన్నారు.

మొక్కలు ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటాం

పెద్దాపూర్ గ్రామ పరిధిలో బీటీ రోడ్డు ఇరువైపులా హరితహారం మొక్కలు నాటిన కొందరు రైతులు నిర్లక్ష్యానికి పాల్పడుతూ రోడ్డుకు ఆనుకొని ప్రతి ఏటా దిక్కులు పోతం చేస్తు మొక్కలు లేకుండా చేస్తుండ్రు పొలాల యజమానులకు గ్రామ పెద్దల సమక్షంలో విన్నవించాం రైతులు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు హరితహారం మొక్కల ఎదుగదలకు సహకరిస్తాం అంటూనే మళ్లీ అదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత కాకుండా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తాం రైతులు తీరు మార్చుకోకపోతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మొక్కలు ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటాం

-పంచాయతీ కార్యదర్శి, మహేష్, పెద్దాపూర్

త్యాగానికి ప్రతీక బక్రీద్

- ఈద్గాల వద్ద ముస్లింల ఈద్ అల్ అజహా ప్రత్యేక నమాజ్
- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు
- నాగర్ కర్నూల్ లో ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి శుభాకాంక్షలు

నవ తెలంగాణ- కందనూలు

ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధల మధ్య సోమవారం ఘనంగా జరుపుకున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డున గల ఈద్గా వద్ద ప్రత్యేక నమాజును గావించారు. ఈ సందర్భంగా జామీయా నిజామీయాకు చెందిన ఆలిం, జామియా మస్జిద్ ఖతీబ్ హాఫీజ్ షాకీర్ సిద్ధిఖీ , హాఫీజ్ మహబూబ్ అలీలు బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. బక్రీద్ పండుగ అంటే త్యాగానికి ప్రతిగాని సూచించారు.ముస్లింలకు అల్లా భక్తులకు ప్రసాదించిన ఐదు అంశాలలో హజ్ కూడా ప్రధానమైనదన్నారు. బక్రీద్ ప్రాముఖ్యతను గుర్తించుకొని ఆర్థిక స్తోమత కలిగిన ప్రతి ఒక్కరు కుర్బానీ ఇవ్వాలని ఖురాన్ చెబుతుందన్నారు. స్తోమత కలిగి ఉంటే ఇంటిల్లిపాదిపై కుర్బానీ కచ్చితంగా ఇవ్వాల్సిందేనన్నారు. ఇబ్రహీం అలై సలాం త్యాగనిరతికి ప్రతీక అయిన బక్రీద్ ను నిష్ఠతో పూర్తి చేయాలని వారు సూచించారు.అల్లా కరుణ ఉన్నంతవరకు సమాజంలో మంచి ఉన్నంతవరకు ప్రపంచం సుఖశాంతులతో వర్ధిల్లు తుందన్నారు. బక్రీద్ ప్రాముఖ్యతను కళ్లకు కట్టినట్లుగా వివరిస్తూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో అల్లాను స్మరించిన వారే ఆయన కృపకు పాత్రులు అవుతారని వారన్నారు.ఈద్ అల్ అజాహ ప్రత్యేక నమాజును జామియా నిజామీయాకు చెందిన హాఫీజ్ అన్వరుల్ హక్ చదివించగా, జామె మస్జిద్ షాహీ ఇమామ్ అబ్దుల్ హక్ ఖుద్బా తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వక్ఫ్ కాంప్లెక్స్ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ఏర్పాట్లలో సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి ఈద్గా వద్దకు వచ్చిన ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు వారు ముస్లింల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపాలిటీ కి ప్రత్యేక అభినందనలు

నాగర్ కర్నూల్ ఈద్గా వద్ద బక్రీద్ ప్రత్యేక నమాజ్ కోసం ఏర్పాట్లు చేసిన మునిసిపాలిటీ పాలకవర్గానికి, కమిషనర్, సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎండ వేడిమిని తట్టుకునే విధంగా పెండాల్స్ ఏర్పాటు చేయడం ఈద్గాకు పెయింటింగ్, మైక్ సెట్ ఇతర ఏర్పాట్లు ఘనంగా చేశారని కాంప్లెక్స్ అధ్యక్ష,కార్యదర్శులు నసర్,అబ్దుల్లా ఖాన్ మున్సిపల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

-ముస్లింలకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు

నాగర్ కర్నూల్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్సీ కుచకుళ్ళ దామోదర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో సోమవారం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. బక్రీద్ త్యాగానికి భక్తికి ప్రత్యేక గా ఈద్ ఉల్ జుహా సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయమే ఈద్గాల


కందనూలులో..

వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు బక్రీద్ పర్వదిన ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీకైన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. ముస్లిం సోదర సోదరీ మణులందరికీ బక్రీద్ పర్వదిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.పట్టణం లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్దకారుపాముల, యాపట్ల, పెద్దకొత్తపల్లి, మరికల్, చిన్న కొత్తపల్లి, వెన్న చర్ల, సాతాపూర్, చంద్రకల్, జొన్నల బొగుడ, కల్వకోల్ తదితర గ్రామాలలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధ తో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లిముస్లిం సోదరులు సుల్తాన్, బాలపీరు, డబల్ రొట్టెల బాబా, బాబా బసురుద్దీన్, మహమూద్, కాజా, ఫరీద్ అదేవిధంగా యాపట్ల గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు ఎండి జాంగిర్, నిరంజన్, సాదిక్ ,ఖదీర్, ఖాసిం, షకీల్ సలీం, మజీద్, పలు గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రార్థనలు చేసుకున్న అనంతరం హిందూ సోదరులను ఆలింగానం చేసుకొని ఈద్ ముబారక్ చేసుకొనిమతసామారత్యాన్ని చాటుకున్నారు .

తిమ్మాజిపేట : ముస్లింలకు దిశా నిర్దేశం చేసేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్ పండుగను సోమవారం మండలంలో ని తిమ్మాజిపేట, గుమ్మకొండ, ఆవంచ గోరిట, తదితర గ్రామాలలో ముస్లిం ప్రజలు ఘనంగా బక్రీద్ పండుగను నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలలో దూరంగా ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం ప్రజలకు మండల ప్రయకులు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఊరుకొండ: త్యాగానికి ప్రతిక అయిన బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం బక్రీద్ పండగను పురస్కరించుకొని ఊరుకొండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పవిత్రమైన బక్రీద్ పండుగ త్యాగం, సహనం ఇచ్చే సందేశాలకు ప్రతీక అని.. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటు.. ఆత్మీయ ముస్లీం సోదరులందరు ఈ పండుగ జరుపుకున్నారు.కరుణకు, భక్తికి, విశ్వాసానికి, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను. అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ముస్లింలు ఆకాకించారు. అభిలాషించారు.

అచంచలమైన దైవభక్తికి, త్యాగనిరతికి బక్రీద్ పండుగ చిహ్నమని ప్రవక్తలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించు కుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కోవాలన్నారు. ఈ పండుగ సోదరాభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాక్షించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వివిధ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ముస్లిం సోద రులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

పెంట్లవెల్లి: ముస్లిం ప్రజలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో బక్రీద్ (ఈద్ ఉల్ ఆజ) పండుగ ఒకటి. పెంట్లవెల్లి మండల కేంద్రంలో మరియు జటప్రోలు గ్రామంలో బక్రీద్ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇస్లాం ప్రవక్తలలో ఒకరైన ఇబ్రహీం అస్సలాం, అల్లాహు ఆజ్ఞను శిరసా వహించి తన కుమారుని బలి ఇచ్చేందుకు సిద్ధం కావడానికి స్మరిస్తూ ముస్లిం ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారు.ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి ఈద్‌గాహ్ లలో ఈద్ నమాజును ఆచరించి ఖుర్బాని సమర్పించి ఖుర్బానీ గా ఇవ్వబడిన మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం తమ కొరకు ఉంచుకొని రెండో భాగం చుట్టాలకు స్నేహితులకు పంచి మూడవ భాగం పేదలకు అందించారు.తమకు ఉన్న దాంట్లోనే కొంత ఇతరులకు పెట్టడాని మించిన దాతృత్వం మరొకటి లేదని ఈ పండుగ తెలియజేస్తుందని ముస్లిం సోదరులు భావిస్తారు.




తెలకపల్లిలో..


తిమ్మాజీపేటలో..


అచ్చంపేటలో..


ఊర్కొండలో..


పెద్దకొత్తపల్లిలో..


పెంట్లవల్లిలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
మంగళవారం | జూన్ 18, 2024 | www.navatelangana.com

ఈద్గా వద్ద నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



మక్తల్ : మక్తల్ కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర నూతనంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. బక్రీద్ సందర్భంగా ఈ ప్రాం తంలో ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని ముస్లింలు ఎమ్మె ల్యేని అడగగా అందుకు స్థానిక ఎమ్మె ల్యే స్పం దించి మీకు బక్రీద్ పండుగ వరకు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. బక్రీద్ పండుగ సంద ర్భంగా మక్తల్ ఈద్గా వద్ద నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

- యువ నాయకుడు బండారి సునంద్



గట్టు : రాష్ట్ర ప్రభుత్వం 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని బండారి సునంద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 11 వేల ఉపాధ్యాయ పోస్టులు వేయడం సమాజసం కాదని అన్నారు. విద్య శాఖ మంత్రి నే లేడు ఈ ప్రభుత్వంలో అలాంటిది పోస్టులు వివరాలు విద్య శాఖ మంత్రి చర్చించి నిర్ణయం తీసుకొని తర్వాత పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖ అధికారులుతో మాట్లాడి 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి 3 నేలల తర్వాత డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత నేలలో టెట్ క్వాలిఫై అయిన వారికి కూడా సమయం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే విద్య శాఖ అధికారులుకు చెప్పి డీఎస్సీని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. నాయకులు చింతరెవుల మునీ మాట్లాడుతూ డీఎస్సీకి 3 నేలల టైం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ తదితరులు ఉన్నారు.

సామాజిక మాధ్యమాల్లో ..
అనుచిత పోస్టులు పెట్టొద్దు : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యాలు, దుష్ప్రచారం, ఇతరుల మనో భావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. రాజకీయంగా , కుల, మత, ప్రాంతీ యం గాను ప్రజల భద్ర తకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేస్తే చట్టప్రకారం చర్యలు ఉంటా యన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. సామా జిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపై ప్రత్యేకంగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని సూచించారు.

20న జిల్లా సదస్సును ..
విజయవంతం చేయండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్యగౌడ్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్‌లో ఈ నెల 20వ తేదీన జిల్లా రైతు సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ కోరారు. సోమవారం నారాయ ణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో రైతులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. మారుతున్న వాతావరణంలో సాగు యజమాన్య పద్ధతులు, విత్తనాలు, ఎరువులు, పురుగు, మందులు వాడే విధానం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప మాట్లాడుతూ జిల్లా సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ధరల సూచీని విడుదల చేసి..
కార్మికుల వేతనాలు పెంచాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర కార్మిక శాఖ నెల నెల విడుదల చేయాల్సిన ధరల సూచీనీ వెంటనే విడుదల చేసి కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, వీవీ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆఫీస్ బేరర్ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీజేపీ పాలనలో పెట్రోల్ , డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, కార్మికుల ఆదాయం మాత్రం పెరగడం లేదని అ న్నారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా శ్రమ జీవులు ఆహార ఖర్చులను తట్టుకోవడానికి ధరల సూచినీ విడుదల చేయడం దానిని బట్టి సంస్థల యాజమాన్యాలు కరువు భత్యం పెంచడం దశాబ్దాలుగా అమలులో ఉన్న చట్ట బద్ధ ప్రక్రియ అని, దీంతో ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు అవసరమైన పోషకాహారాన్ని తీసుకోవాలనేది ఈ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం అని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ధరల సూచి విడుదల చేయడం లేదని విమర్శించారు. ధరల సూచినీ విడుదల చెసి ఉంటే సూచిలో పేర్కొన్న వ్యత్యాసాన్ని బట్టి సంస్థల యాజమాన్యాలు వేత నాలు పెంపు ప్రక్రియ ఉంటుందని అన్నారు. కార్మికులను శ్రమ దోపిడీ చేయడానికే ధరల సూచి విడుదల చేయడం లేదని విమర్శించారు. ధరల సూచినీ తెలపకపోవడంతో పెట్టుబడి దారులకు లాభాలు కార్మికులకు కష్టాలను కల్పించడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తున్నదని అన్నారు. జిల్లా కేంద్రంలోని వివిధ రకాల బట్టల షాప్లు పెట్రోల్ బంక్‌లు, పరిశ్రమలలో 8 గంటల పనిదినాలు అమలు జరపకుండ 12 గంటల పని దినాలు అమలు చేసి కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులను శ్రమ దోపిడీ చేస్తు న్నారని ధ్వజమెత్తారు. జిల్లా కార్మిక శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్య టించి 8 గంటల పని దినాలు అమలు కోసం యాజమాన్యాలపై ఒతిడీ తేవాలని, సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడిచిన డిస్పెన్సరి హాస్పిటల్ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల అమలు కోసం సీఐటీయూ నిరంతరం అండగా ఉండి పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో ఆఫీస్ బేరర్స్ ఉప్పేర్ నరసింహ , ఏమేలమ్మ , వెంకటేశ్వర్లు , గట్టన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'బక్రీద్' వేడుకలు



మక్తల్‌లో..



నారాయణపేటలో..

మక్తల్ : మక్తల్ పట్టణంలోని ముస్లిం సోదు రులు త్యాగానికి ప్రతీక జరుపుకు బక్రీద్‌పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మౌలానాలు ప్రపంచ శాంతి కోరు తూ మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహి ంచారు. అనంతరం ఒకరికొకరూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ మున్సిపాలిటీ చైర్మన్ ,అన్వార్ హుస్సేన్ ,మౌలానా అబ్దుల్ కవి షబ్, ఖాజీ మొహమ్మద్ షాబుద్దీన్, హనీబీ ఉర్ రెహమాన్ రాయచూరు, ఇషాక్ రాయిచూర్,అబ్దుల్ మన్నన్‌తదితరులు పాల్గొన్నారు.

మసీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు..

నవ తెలంగాణ - ఉండవల్లి

బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మసీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుటుంబంలోని ముస్లింలందరూ ప్రార్థనలు చేసి కొత్తబట్టలు ధరించి. పేద వర్గాల్లోనే పేద లకు దానధర్మాలు చేశారు. మతాలకతీతంగా ముస్లిం లం దరూ సోదరా భావంతో హిందువులు ముస్లింలు బాయ్ బాయ్ చెప్పుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని హిందువులు, ముస్లింలు కలిసి ఉం డాలని అల్లాని ప్రార్థించినట్లు ముస్లింలు పేర్కొన్నారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు..

నవతెలంగాణ - నారాయణపేట

బక్రీద్ పండగ సందర్భంగా సోమవారం ఈద్గా దగ్గర ముస్లింలకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా ంతూ మత సామరస్యానికి ప్రతిరూపంగా పండగలను జరుపుకోవడం సంతోషకరమని అ న్నారు. ఈ కార్యక మం లో పట్టణ మై నార్టీ అధ్యక్షులు మహమూద్ అన్సారీ, పట్టణ కార్యదర్శిచెన్నారెడ్డి, మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..

స్పోర్ట్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సోమవారం ఏబీ స్పోర్ట్స్ మెటీరియల్ నూతన షాపును మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజుగౌడ్, ఆత్మకూరు మండలాధ్యక్షుడు పర మేష్, పట్టణ అధ్యక్షులు నల్ల గొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, నియోజకవర్గం నాయకులకు తులసి రాజు, అంబే ద్కర్, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ,ఎస్ఐ నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వినాయక విగ్రహాల తయారీ

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని అమర చింత రోడ్డు నందు షిరిడీ సాయిబాబా ఆలయ సమీపంలో రాజస్థాన్ రాష్ట్రా నికి చెందిన పలువురు కార్మి కులు ఆత్మకూరు పట్టణంలో గుడిసె వేసుకొని వినాయక విగ్రహాలను తయారు చేయడం ప్రారంభించారు. ఇటి వినా యక చవితి ఈ సంవత్సరం సెప్టెంబర్ 7న రానుంది. అనగా ఇంకా మూడు నెలల కాల పరిమితి ఉన్నా.. ఇప్పటినుంచి నిర్మాణాలు చేపట్టడం ప్రారంభించారు. ఈ నిర్మాణంలో దాదాపు 20 మం ది కార్మికులు పనిచేస్తున్నారు. దాదాపు 200 విగ్ర హాలు తయారు చేయనున్నట్లు నిర్వా హకులు సునీల్ రామ్ లాల్ పేర్కొన్నారు. ఈ నిర్మాణానికి మట్టితో కూడిన పౌడర్, కొబ్బరి పీచు తో నిర్మాణం చేపడు తున్నట్లు అయిన పేర్కొ న్నారు. ఆ తర్వాత రంగులు వేసి అందంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టను నట్లుఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



క్రిమిసంహారక మందు వాసనతో
అపస్మారక స్థితిలోకి అఖిల

- కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిక



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని భీంపురం గ్రామానికి చెందిన నిరుపేద రైతు రాముడు కుటుంబం. కష్టపడితే పూట గడవని గడ్డు పరిస్థితి. అలాంటిది దిన చర్యలో భాగంగా తన సొంత పొలంలో కూతురు అఖిల తన తండ్రికి ఆసరాగా పొలం పనికి వెళ్లి పొలం గట్లకున్న పచ్చి గడ్డిని కోస్తున్న సమయంలో గుబురుగా ఉన్న పచ్చి గడ్డిలో ఉన్న క్రిమి సంహారక మందు డబ్బాను గమనించని అఖిల యధావిధిగా తన కొడ వలితో గడ్డిని కోస్తున సమయంలో అనుకోకుండా క్రిమిసంహారక మందు డబ్బాను కొడవలితో కోయడంతో ఒక్కసారిగా మందు అఖిల మొహానికి, ముక్కులోకి చిమ్మడంతో అక్కడిక్కడే స్పృహ కోల్పోయింది. దీంతో అఖిలను గమనించిన తండ్రి రాముడు వెంటనే తెలంగాణ వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ జిల్లా కన్వీనర్ జీఎం.నర్సింహులుకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన ఆయన ఆదివారం మెరుగైన వైద్యం కోసం కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ఆస్పత్రిలో చేర్పించారు.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ వ్యవ సాయ వృత్తిదారుల యూనియన్ కన్వీనర్ జీఎం.నర్సింహులు మాట్లాడుతూ క్రిమిసంహారక మందులు తయారు చేస్తున్న కంపెనీలు,రైతులకు మం దులు అమ్ముతున్న సమయంలో తగు జాగ్రత్తలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యంగా చేతులకి గ్లౌజ్, తలకి ఎలిమెంట్, ముక్కుకి మాస్క్ తదితర పరికరాలను ధరించి పిచికారి చేయాల్సిన జాగ్రత్తలు చెప్పకపోవడం వల్లే బాలిక అఖిలకు తీవ్ర ప్రాణపాయం సంభవించిందని అన్నారు. 7వ పే కమీషన్ అనుగుణంగా కూలీలకు ఒకరోజు వేతనం రూ.850లు ఇచ్చే విధంగా కనీస వేతన చట్టం ప్రకారంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో ఆయన వెంట బల్గెర ఏసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్ట్ హెచ్.శ్రీనివాసులు,బిజ్వారం ఎస్. తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- భాధిత కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు



నవతెలంగాణ - ధరూర్

బాలికపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అన్నారు. సోమవారం ధరూర్ మండలంలోని చింత రేవుల చౌరస్తాలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైస్ మిల్లు సమీపంలో ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షిం చాలన్నారు. కాట్నపల్లి ఘటనపై నేటికీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయలేని అసమర్థత ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని అన్నారు. కాట్నాపల్లి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఘటన జరిగి నాలుగు రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఘటనపై బాలల హక్కుల కమిషన్ సుమోటో కేసును నమోదు చేసినప్పుడే.. రాష్ట్రంలో పాలన ఏవిధంగా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు. ఘటనపై నేటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్భయ లాంటి చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వా నిదేనని అన్నారు. ఘటనకు పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష విధించా లన్నారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి ల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత కుటుంబం తరపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణి కుమార్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, గద్వాల నియోజకవర్గ ఉపా ధ్యక్షులు సవరన్న, మల్దకల్ మండల అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.